TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ


తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 70 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ శనివారం.04.10.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD




## పారిశ్రామికాభివృద్ధిలో జీటో సేవలు మరువలేనివి




హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: వ్యాపార, వాణిజ్య, విద్యా రంగాల్లో జైన సమాజం పాత్ర మరువలేనిదని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ప్రశంసించారు. హైదరాబాద్‌లోని హెచ్‌ఐసీసీలో మూడు రోజుల పాటు జరగనున్న ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (జీటో) కనెక్ట్ 2025 ఎగ్జిబిషన్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్‌సింగ్ మాట్లాడుతూ ప్రకృతి వనరులు సంక్షోభంలో ఉన్న ఈ రోజుల్లో జైన తత్వం నియంత్రణ మార్గాన్ని చూపిస్తుందన్నారు. ఆధ్యాత్మికత, వ్యాపార, విద్యా రంగాలు ఎదగడానికి జీటో కనెక్ట్ వేదికగా మారిందన్నారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్‌బాబు మాట్లాడుతూ విలువలతో కూడిన అభివృద్ధికి చిరునామాగా తెలంగాణ దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్‌మోడల్‌గా నిలిచిందని అన్నారు. పారిశ్రామికాభివృద్ధికి అత్యంత అనుకూలంగా ఉన్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఒకప్పుడు పారిశ్రామికవేత్తలు ప్రభుత్వాలిచ్చే రాయితీలు, ప్రోత్సాహకాలను చూసే పెట్టుబడులు పెట్టేవారన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఇప్పుడు వారి ఆలోచనా తీరు కూడా మారిందని అభిప్రాయప డ్డారు. జైన సమాజం 'సేవా' స్ఫూర్తిని, తెలంగాణ ఇన్నోవేషన్ ఎకో సిస్టమ్‌తో అనుసంధానిస్తే ప్రపంచం కోరుకుంటున్న నైతిక వృద్ధి నమూనా ఆవిష్కృతమవుతుందని చెప్పారు. నిజమైన యూనికార్న్ అంటే బిలియన్ డాలర్ల విలువ కాదనీ, లక్షలాది మంది జీవితాలను ప్రభావితం చేయడమని యువ పారిశ్రామికవేత్తలు, ఆవిష్కర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ యోగా గురువు రాందేవ్ బాబా, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్‌రావు, జీటో హైదరాబాద్ చాప్టర్ ప్రతినిధులు రోహిత్ కొఠారి, లలిత్ చోప్రా, విశాల్ అంచాలియా, బీఎల్ భండారీ, సుశీల్ పాల్గొన్నారు.

## రాజనాథ్ సింగ్‌కు మంత్రి పొన్నం లేఖ



హైదరాబాద్:అమృత్ తెలంగాణ: హైదరాబాద్ అభివృద్ధి కోసం రక్షణ శాఖ భూముల వినియోగంపై రాష్ట్ర ప్రభుత్వ తరపున ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజనాథ్ సింగ్ కు లేఖ రాశారు. ఈ లేఖపై జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మీ, రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ సంతకాలు కూడా ఉన్నాయి. మంత్రి పొన్నం తన లేఖలో రక్షణ శాఖ భూములను ప్రజా ప్రయోజనాల కోసం తెలంగాణ ప్రభుత్వానికి కేటాయించేందుకు కేంద్రం సానుకూలంగా ముందుకు రావడంపై ధన్యవాదాలు తెలిపారు. హైదరాబాద్%–%సికింద్రాబాద్ జంట నగరాలు వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ సమయంలో, మౌలిక సదుపాయాల విస్తరణకు రక్షణ భూములు కీలకంగా ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. అంతేకాక, కంటోన్మెంట్ నుంచి తెలంగాణ ప్రభుత్వానికి యూజర్ ఛార్జీల కింద సుమారు రూ.1,000 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని త్వరితగతిన విడుదల చేస్తే ప్రజా మౌలిక వసతులు, పౌర సేవలు మరింత మెరుగుపడతాయని తెలిపారు.ప్రజా వినియోగం కోసం భూములను కేటాయించేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించినందుకు కృతజ్ఞతలు తెలిపిన ఆయన, భూమి అప్పగింపు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. నగరాభివృద్ధి, పౌర సౌకర్యాల కోసం జరుగుతున్న మౌలిక సదుపాయాలు, మొబిలిటీ ప్రాజెక్టులకు ఈ భూమార్పిడి అత్యవసరమని గుర్తు చేశారు.అదే విధంగా, గత కొంతకాలంగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ఎన్నికలు జరగకపోవడంపై ఆందోళన వ్యక్తం చేస్తూ, ప్రజాస్వామ్య పరిరక్షణ దృష్ట్యా ఎన్నికలు త్వరితగతిన నిర్వహించాలంటూ రక్షణ మంత్రిని అభ్యర్థించారు. హైదరాబాద్ అభివృద్ధి దిశలో రక్షణ శాఖ అవసరమైన చర్యలు తీసుకుంటుందనే విశ్వాసం తనకుందని మంత్రి పొన్నం ప్రభాకర్ లేఖలో పేర్కొన్నారు.

## నిజాంసాగర్ ప్రాజెక్టుకు భారీ వరద



నిజాంసాగర్: అమృత్ తెలంగాణ: ఎక్కువ ప్రాంతాలతో పాటు జిల్లాలో వారం రోజుల క్రితం కురిసిన భారీ వర్షానికి నిజాంసాగర్ ప్రాజెక్టులోకి భారీ వరద కొనసాగుతుంది. శుక్రవారం సాయంత్రం 6 గంటల వరకు ప్రాజెక్టులోకి 1,08,363 క్యూసెక్కుల వరదనీరు వచ్చి చేరగా.. 5 వరద గేట్లు ఎత్తి మంజీరా నదిలోకి నీటిని విడుదల చేస్తున్నారు. మంజీరా నదిలోకి 38,935 క్యూసెక్కుల నీటిని, ప్రధాన కాలువ ద్వారా 900 క్యూసెక్కుల నీటిని వదులుతున్నట్టు ప్రాజెక్టు ఏఈఈ సాకేత్, అక్షయ్ తెలిపారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 17.802టీఎంసీలకు గాను ప్రస్తుతం ప్రాజెక్టులో 14.803టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్టు చెప్పారు. కాబట్టి కాలువ,నది పరివాహక ప్రాంతలలోనీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

## కొండారెడ్డిపల్లికి సీఎం రేవంత్‌రెడ్డి



వంగూరు :అమృత్ తెలంగాణ: విజయదశమిని పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తన స్వగ్రామమైన అచ్చంపేట నియోజకవర్గంలోని కొండారెడ్డి పల్లికి గురువారం చేరుకున్నారు. ఈనేపథ్యంలో గ్రామంలోని ఆంజనేయ స్వామి గుడికి చేరుకొని కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జమ్మి కార్యక్రమం, అలయ్ బలయ్ ను నిర్వహించారు. కాగా, కొండారెడ్డిపల్లి గ్రామానికి రూ.200 కోట్ల అభివృద్ధి పనులను చేయడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. అభివృద్ధి పనుల్లో.. పాలశీలీకరణ కేంద్రం, బీసీ కమ్యూనిటీ హాల్, ఎస్సీ కమిటీ హాల్, గ్రంథాలయం, గ్రామపంచాయతీ, పిల్లల ఆటస్థలం, పాఠశాల అదనపు గదులు, ఇందిరమ్మ ఇండ్లు, సోలార్ సిస్టమ్, అండర్ విద్యుత్తు, అండర్ డ్రైనేజీ, సీసీ రోడ్లు, ప్లాంటేషన్ ఇలా చెప్పుకుంటూపోతే 19 రకాల కార్యక్రమాలను విజయవంతం చేశారని గ్రామస్తులు తెలిపారు. త్వరలో వంగూరు మండలంలో సమీకృత భవనాలు, 30 పడకల ఆస్పత్రి, రెండు లైన్ల రోడ్లు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నట్టు అధికారులు తెలిపారు. సాయంత్రం రోడ్డు మార్గాన తిరిగి కొడంగల్‌కు చేరుకున్నారు.

## కొత్త మండలాల్లో.. పల్లె పోరులో నిరుత్సాహం




ఆర్మూర్ : అమృత్ తెలంగాణ: రాష్ట్రంలోని మూడు విడుతాలలో పంచాయతీ పోరును నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్ణయించగా ,జిల్లాలో మాత్రం రెండు విడతల్లోనే పోలింగ్ పూర్తికానుంది. నియోజకవర్గంలోని కొత్తగా ఏర్పడిన మండలాలైన ఆలూర్, డొంకేశ్వర్ లలో రిజర్వేషన్ల ఖరారుతో నాయకులు నిరుత్సాహంగా ఉన్నారు .మరోపక్క కోర్టు తీర్పుపై ఉత్కాంత నెలకొంది. డివిజన్లోని నాయకుల అంచనాలు తలకిందులయ్యాయి.

2024 నుండి గెలుపు ధీమాగా ప్రధాన పార్టీల నేతలు గురిపెట్టగా, ఆశావాహులు టికెట్ కోసం నేతల చుట్టూ ప్రదక్షిణలు కొనసాగిస్తున్నారు. కాగా పార్టీ నేతలు మాత్రం గెలుపు గుర్రాల కోసం అన్వేషిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల గడువు ముగిసినప్పటి నుంచి ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుంది. 2024 జూన్ లో జడ్పిటిసి, ఎంపీటీసీల పదవీకాలం ముగిసింది. సర్పంచుల పదవీకాలం సైతం ముగిసి దాదాపు 20 నెలలు అవుతుంది. ఈ మండలాల్లో బీసీలకు స్థానాలు పెరుగగా, పదవులు ఆశించిన నేతలకు రిజర్వేషన్లు కలిసి రాకపోవడం తో తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు. కొత్తగా ఏర్పడిన మండలాల్లో మొదటిసారి జరగనున్న జడ్పిటిసి, ఎంపీపీ ఎన్నికల్లో గెలిచి సత్తా చాటాలని ఉత్సాహంగా ఉన్న నాయకుల ఆశలు అడియాశలు అయ్యాయి.

నియోజకవర్గంలోని ఆలూరు, డొంకేశ్వర్ కొత్త మండలాలుగా సుమారు రెండు సంవత్సరాల క్రితం ఏర్పడ్డాయి. చిన్న మండలాలు కావడంతో కొందరు నాయకులు జడ్పిటిసి, ఎంపీపీ ఎన్నికలలో పోటీ చేయాలని కసరత్తు చేస్తూ ఆ దిశగా నడుస్తున్నారు. అయితే వీరికి రిజర్వేషన్లు కలిసి రాకపోవడంతో తలలు పట్టుకుంటున్నారు. ఆలూరులో పలువురు నాయకులు పోటీ చేసేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు అలాంటి వారికి రిజర్వేషన్ అనుకూలించకపోవడంతో నిరుత్సాహానికి గురయ్యారు.

ఆలూరు జడ్పిటిసి స్థానం ఎస్సి మహిళ, ఎంపీపీ పదవిని ఎస్సీకి కేటాయించారు. డొంకేశ్వర్ మండల జడ్పిటిసి ఎంపీపీ స్థానాలు ఎస్సి మహిళలకే కేటాయించారు .దీంతో పోటీకి సిద్ధపడ్డ నాయకుల ఆశలు అడియాశలయ్యాయి. ఆర్మూరు జడ్పిటిసి ఎంపీపీ స్థానాలు రెండు జనరల్ మహిళలకే రిజర్వు కావడంతో పోటీ చేయాలనుకున్న నాయకులకు అవకాశం లేకుండా పోయింది. జడ్పిటిసిల స్థానం 20 ఏళ్ల అనంతరం మహిళలకు రిజర్వు అయింది పోటీ చేయాలని ఆశించిన నాయకులకు నిరాశే ఎదురతుంది.

రెండవ విడతలో – రెండవ విడత పంచాయతీ ఎన్నికలు నవంబర్ 4న రెవిన్యూ డివిజన్లోని 13 మండలాలతో పాటు నిజామాబాద్ డివిజన్లో మూడు మండలాలలో మొత్తం 264 గ్రామపంచాయతీలు,2512 వార్డుల్లో ఎన్నికలు జరగనున్నాయి. రెండో విడత ఎన్నికలు డివిజన్లోని ఆలూరు, ఆర్మూర్ , బాల్కొండ ,భీంగల్ ,డొంకేశ్వర్ , జక్రాన్ పల్లి, కమ్మర్పల్లి, మెండోరా ,మోర్తాడ్, వేల్పూర్ , ఎయిర్ గట్ల పాటు నిజామాబాద్ డివిజన్లోని ధర్పల్లి, మాక్లూర్, సిరికొండ మండలాలలో జరగనున్నాయి.

## తాగి..తూలుతూ



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: దసరా సందర్భంగా రాష్ట్రంలో మద్యం ఏరులై పారింది. మందు బాబులు తాగి ఊగారు. ఈ సారి దసరా పండుగ, గాంధీ జయంతి ఒకే రోజు రావడంతో ప్రభుత్వం ఒక రోజు మద్యం విక్రయాలపై నిషేధం విధించింది. అయినా. అమ్మకాల్లో మాత్రం ఎక్కడా తేడా రాలేదు. గతేడాదితో పోల్చితే ఇప్పటి వరు ఏడు శాతం మద్యం విక్రయాలు పెరిగాయి. సెప్టెంబర్ 29న రూ.278 కోట్లు, 30న రూ.333 కోట్లు, అక్టోబర్ 1న రూ.86.23 కోట్లు మొత్తం 697.23 కోట్ల అమ్మకాలు జరిగాయి. గత సంవత్సరంతో పోలిస్తే మూడు రోజుల అమ్మకాలపై 60 నుంచి 80 శాతంగా పెరిగాయి. మొత్తంగా సెప్టెంబర్ మాసంలో రూ.3,048 కోట్ల అమ్మకాలు సాగాయి. గత ఏడాది సెప్టెంబర్ మాసంలో 2,838 కోట్లు అమ్మకాలు జరిగాయి. ఇందులో 29.92 లక్షల కేసుల లిక్కర్, 36.46 లక్షల కేసుల బీర్ల అమ్మకాలు జరిగాయి. మద్యంతో పాటు కూల్ డ్రింక్స్, చికెన్, మటన్, చేపలు పెద్ద ఎత్తున అమ్ముడయ్యాయి. ఇదిలా ఉండగా గాంధీ జయంతి రోజు మాంసం విక్రయాలు చేపట్టకూడదని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. ప్రధానంగా కార్పొరేషన్లలో ప్రభుత్వ ఉత్తర్వులు అమలు చేసేందుకు ప్రయత్నించినా ఫలితాలు ఇవ్వలేదు.

## ఉత్తరాంధ్రకు ఫ్లాష్ ఫ్లడ్స్ ప్రమాదం




విశాఖపట్నం:అమృత్ తెలంగాణ: ఉత్తరాంధ్ర జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ ప్రకటించింది. వంశ ధార, నాగావళి నదులకు ఫ్లాష్ ఫ్లడ్స్ ప్రమాదం ఉందని పేర్కొంది. శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరంలో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ జారీ చేసింది. విశాఖ, అనకాపల్లి, అల్లూరి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ అయ్యింది. 20 సెంటీమీటర్ల పైగా వర్షం నమోదయ్యే చాన్స్ ఉందని వాతావరణ అధికారులు వెల్లడించారు. కళింగపట్నం సమీపంగా తీవ్ర వాయుగుండం కేంద్రీకృతమై ఉంది. వాయువ్య దిశగా కదులుతూ అర్ధరాత్రి పారాదీప్–గోపాల్‌పూర్ మధ్య తీవ్ర వాయుగుండం తీరం దాటనుంది. తీరం దాటే సమయంలో 70 కి.మీ పైబడిన వేగంతో ఈదురు గాలులు వీస్తాయని.. వాతావరణ శాఖ తెలిపింది. సముద్రం అలజడిగా మారింది.

# శ్రీ... మాత రాజశ్యామల ఆలయంలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు.

## భక్తి ఉత్సవం నడుమ ముక్కు పుడకల లక్కీడ్రా.. పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు

నిర్మల్ జిల్లా అక్టోబర్ 3 అమృతత్ తెలంగాణ నిర్మల్ జిల్లా కేంద్రంలో గల రాజశ్యామల పీఠం ఆధ్వర్యంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంలో నిర్మల్‌లోని శ్రీమాతా రాజశ్యామల పీఠం ఆవరణలో భక్తి, ఉత్సాహం నడుమ ముక్కుపుడక లక్కీ డ్రా ఘనంగా నిర్వహించబడింది. ఈ ప్రత్యేక కార్యక్రమంలో సుమారు ఎనిమిది వందల మంది పైగా భక్తులు పాల్గొని తమ పేర్లను నమోదు చేసుకుని ఉత్సవానికి భాగస్వాములయ్యారు. పారదర్శకంగా చిట్టీలను సిద్ధం చేసి, భక్తుల సమక్షంలో లక్కీ డ్రా నిర్వహించగా, బహుమతులు పొందిన విజేతల పేర్లను ప్రకటించారు. మొదటి బహుమతి బంగారు ముక్కుపుడక గెలుచుకున్న వారు ప్రవీణ్ (గొల్లపేట్), రెండవ బహుమతి అమ్మవారి వెండి విగ్రహం గెలుచుకున్న వారు చంద్రవీరరెడ్డి (నిర్మల్), మూడవ బహుమతి అమ్మవారి వెండి కాయిన్ గెలుచుకున్న వారు అద్వైత కాగా, నాలుగవ బహుమతిగా అమ్మవారి కంకణాలు ముగ్గురికి పి.అఖిల్, నిరోష, కే.శ్రీనివాస్ కు అందాయి. బహుమతులను రేణుక చండికా సహిత అష్టాదశ శక్తి పీఠాల అమ్మవార్ల సమక్షంలో గురుదేవులు శివరాజయోగి కృష్ణస్వామీజీ వారు లక్కీ డ్రాలో విజేతలకు అందజేశారు. బహుమతులు అందుకున్న వారందరూ ఆనందంతో, భక్తుల హర్షధ్వానాల మధ్య అమ్మవారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, "దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈ లక్కీ డ్రా భక్తులకు ఒక ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని కలిగించడం మాత్రమే కాదు, అమ్మవారి కరుణాస్వరూపం అందరికీ సమానంగా ఉందనే భావనను సాక్షాత్కరింపజేసింది. ఎవరికీ బహుమతి వచ్చినా, రాకపోయినా, అందరికీ అమ్మవారి ఆశీర్వాదం లభించిందనే నమ్మకం ఈ కార్యక్రమం ద్వారా భక్తుల హృదయాల్లో పునరుద్ధరించబడింది" అని పేర్కొన్నారు. ఈ మహా ఉత్సవాల్లో భాగంగా ఇలాంటి



భక్తులకు బహుమతులు అందజేస్తున్న పీఠాధిపతి

కార్యక్రమాలు భక్తులలో ఐక్యతను పెంపొందించడమే కాకుండా, పీఠం ఆధ్యాత్మిక సేవల ప్రాధాన్యతను మరింత విస్తృతంగా పరిచయం చేశాయి. దసరా పర్వదినాల్లో భక్తులు ఇంత పెద్ద సంఖ్యలో పాల్గొనడం అమ్మవారి పట్ల వారి విశ్వాసానికి నిదర్శనమని, ఈ లక్కీ డ్రా వారికొక చిరస్మరణీయ అనుభూతిగా నిలుస్తుందని నిర్వాహకులు అన్నారు.

# నిర్మల్ బుద్ధ విహార్ లో ఘనంగా జరిగిన 69వ దమ్మ చక్ర పరివర్తన దినోత్సవ వేడుకలు......



బుద్ధ విహార్ కార్యక్రమంలో పాల్గొన్న బౌద్ధులు



నిర్మల్ జిల్లా అక్టోబర్ 3 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా కేంద్రంలోని సోపి నగర్ లో గల శ్యామ్ గాడ్ ముందర ఉన్న నిర్మల్ బుద్ధ విహార్ లో నిర్మల్ బుద్ధ విహార్ కమిటీ ఆధ్వర్యంలో 69వ దమ్మచక్ర పరివర్తన దినోత్సవాలను ఘనంగా జరిపారు. కార్యక్రమంలో ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి గౌతమ బుద్ధుని విగ్రహానికి పూలు సమర్పించి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి బుద్ధ విహార్ ఆవరణలో లో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాలలు వేసి పంచశీల జెండాను నీలి జెండాను ఎగురవేశారు. బుద్ధ విహార్ లో బుద్ధ వందన చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మానవులందరూ ప్రపంచ శాంతి మూర్తి గౌతమ బుద్ధుడు చూపినటువంటి శాంతి మార్గంలో నడవాలని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి, బోధిసత్వ పరమపూజ్య డాక్టర్ బాబాసాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ 14. అక్టోబర్.1956 లో మహారాష్ట్రలోని నాగపూర్ లో 5 లక్షల జనాలతో బౌద్ధ మతాన్ని స్వీకరించడం జరిగింది అని అన్నారు. అప్పటినుండి దేశవ్యాప్తంగా దమ్మచక్ర పరివర్తన దినోత్సవాలను జరుపుకోవడం జరుగుతుంది. అంబేద్కర్ కోరుకున్నటువంటి భారతదేశన్ని బౌద్ధమయ భారతదేశం గా తీర్చేదిద్దాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బుద్ధ విహార్ కమిటీ అధ్యక్షులు కుంటోళ్ల వెంకటస్వామి, గౌరవ అధ్యక్షులు ప్రభాకర్ సానే, ఉపాధ్యక్షులు రావుల గంగన్న, జాడే సంజీవ్, గౌరవ సలహాదారులు బొడ్డు లక్ష్మణ్, జాడే శాంతారాం, భారతీయ బౌద్ధ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడోళ్ళ క్రాంతి కిరణ్, మారపాక భీమయ్య, నీగులపు లింగన్న , బక్కూరి రవీందర్,బుద్ధ విహార్ నిరంతర దమ్మ సేవకుడు మధుకర్ గైక్వాడ్, ఉపాసిక ఉపాసకులు తదితరులు పాల్గొన్నారు. అంతిమ గాధ తో కార్యక్రమాన్ని ముగించడం జరిగింది. అనంతరము అరటి పండ్లను పంపిణీ చేయడం చేశారు.

# ప్రశాంతంగా విజయదశమి వేడుకలు

## గోదావరి చెంతకు చేరిన దుర్గదేవి అమ్మవారు
## కన్నుల పండగగా మహిశాసుర మర్దనం
## అడాంబరంగా అమ్మవారి శోభయాత్ర
## యాత్రతో పాల్గొన్న మహిళలు,భక్తులు





జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోదుర్, తిమ్మపూర్, తిమ్మపూర్ తండ,యామాపూర్, ఫకిర్ కోండాపూర్, వేములకుర్తి,బర్దిపూర్, ములరాంపూర్,ఎర్దండి, కోమటి కోండాపూర్,వర్షకోండ,డబ్బ,అమ్మకపెట్, ఇబ్రహింపట్నం, ఎర్రపూర్,కేశాపూర్, కోజన్ కోత్తుర్ గ్రామలలో గురువారం దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు దుర్గాదేవి అమ్మవారి మహిషాసుర మర్దన కార్యక్రమంలో భాగంగా అమ్మవారు మహిషాసుర మర్దనిగా భక్తులు దర్శనం ఇచ్చారు. ఈమేరకు ఉత్సవ కమిటీ సభ్యులు అమ్మవారి విగ్రహాన్ని ప్రత్యేక వాహనంలో ఏర్పాటు చేసి శోభాయాత్ర నిర్వహించారు. శోభయాత్రలో సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. గ్రామాలలోని ప్రధాన వీధులలో అమ్మవారి శోభాయాత్ర దర్గా మహిళలు భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఏర్పాటు చేసిన మహిషాసురుని అమ్మవారు మర్దనం చేయగా విజయదశమి వేడుకలకు నిర్వహించుకున్నారు. ఆయా గ్రామాలలోని చెరువులలో, గోదావరి నదులలో అమ్మవారి నిమజ్జనం జరిగింది. జంబి వృక్షానికి పూజలు నిర్వహించి జంబియాకును పంచుకొని ప్రజలందరూ సంతోషంగా అలైబలై చేసుకున్నారు కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బిజెఎల్పి నేత ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి ని మర్యాదపూర్వ కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన మండల నాయకులు.....



మహేశ్వర్ రెడ్డిని కలిసిన దృశ్యం

నిర్మల్ జిల్లా అక్టోబర్ 3 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా కేంద్రంలో , బిజెపి ఎమ్మెల్యే బిజెఎల్పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి,ని మర్యాదపూర్వకంగా కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలపడం జరిగింది అదేవిధంగా రాబోయే స్థానిక ఎన్నికల గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మండల ఈ కార్యక్రమంలోఅధ్యక్షులు బర్కుంట నరేందర్, మాజీ సర్పంచ్ శివాజీ పటేల్, నాయకులు దత్తురాం, బొల్లి గంగారాం, తదితరులు పాల్గొన్నారు

# రెండు గదులు పై రగులుతున్న వివాదం

అశ్వారావుపేటఅమృత్ తెలంగాణ: రెండు గదులు ఇళ్ల కేటాయింపు లో వివాదం రోజు రోజు కి రగులుతుంది. స్థానికులకు అన్యాయం చేశారంటూ బుధవారం నందమూరి కాలనీ వాసులు ఖమ్మం దేవరపల్లి రాష్ట్రీయ రహదారి పై అంతర్రాష్ట్ర సరిహద్దు సమీపంలోని ఆర్టీఏ చెక్ పోస్ట్ వద్ద రాస్తారోకో చేపట్టారు. కాలనీ లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ కేటాయింపులో గ్రామసభ లేకుండా డ్రా పద్ధతిలోనూ కాకుండా చీకటి ఒప్పందాలతో మున్సిపాలిటీలోని వేరే ప్రాంతం వారికి ఇల్లు కేటాయించారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.నిలువ నీడ లేకుండా కాలనీలో చాలామంది ఉన్నామని, మాలో ఒక్కరికి కూడా ఇల్లు రాకుండా మొత్తం ఇళ్ళు వేరే వారికి ఎలా ఇస్తారని ఆందోళన చేపట్టారు.సమస్యను పరిష్కరిస్తానని చెప్పిన తహశీల్దార్ సీహెచ్వీ రామక్రిష్ణ ముఖం చాటేశాడని, అధికారులు సమస్య పరిష్కరించే దిశగా ఏ ఒక్క చర్య చేపట్టకపోవడంతో ఆగ్రహించిన కాలనీవాసులు రాష్ట్ర సరిహద్దుల్లోని హైవేని దిగ్బంధం చేశారు. అధికార యంత్రాంగం వచ్చేవరకు కదిలేది లేదని భైఠాయించదాంతో హైవే కిరువైపులా భారీగా వాహనాలు నిలిచిపోయాయి.



ఘటనా స్థలానికి చేరుకున్న ఎస్.హెచ్.ఓ యయాతి రాజు,అదనపు ఎస్ఐ ఊకే రామ్మూర్తి లు అధికారులతో చర్చలు ఏర్పాటు చేస్తామని ధర్నా చేస్తున్న వారికి హామీ ఇచ్చి స్తంభించిన వాహనరాకపోకలను పునరుద్ధరించారు.

# సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో 6న ఆర్ఆర్ఆర్ లో భూములు కోల్పోతున్న భూనిర్వాసితులతో ధర్నా

భువనగిరిఅమృత్ తెలంగాణ: ప్రభుత్వం త్రిబుల్ ఆర్ కోసం భూసేకరణ చేయాలని నిర్ణయించింది భువనగిరి జిల్లాలో తుర్కపల్లి, యాదగిరిగుట్ట, భువనగిరి, వలిగొండ, చౌటుప్పల్, నారాయణపురం, మండలాల్లో వేల ఎకరాల రైతుల పట్టా భూములు త్రిబుల్ ఆర్ భూ సేకరణలో కోల్పోతున్నారు ప్రధానంగా చిన్న సన్నకారు రైతులే నిర్వాసితులవుతున్నారు భూములు కోల్పోతున్న రైతులతో ఈ నెల 6న ఎచ్ఎండిఏ కార్యాలయం ముందు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహిస్తున్నట్లు ఆ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ జహంగీర్ అన్నారు. శుక్రవారం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ముందు ప్రకటించిన అలైన్మెంట్ కాకుండా దాన్ని 28 కిలోమీటర్లు కుదించడం వల్ల పట్టణ మండల కేంద్రాలకు చేరువలో ఉన్న సారవంతమైన వరి, పత్తి పండే భూములు అత్యధికం కోల్పోతున్నారు. సేద్యయోగ్యం కానీ భూములను తీసుకోవాలని చట్టం చెబుతున్న కొందరు పారిశ్రామికవేత్తలు రాజకీయ నాయకులు సంపన్న వర్గాలను కాపాడేందుకు అలైన్మెంట్ ను మార్చి రైతాంగానికి ఎక్కువ నష్టం కలిగించాలని చూస్తున్నారన్నారు. దీన్ని సీపీఐ(ఎం) తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. ప్రభుత్వ నిర్ణయం వల్ల వందల కుటుంబాలు భూమిలేని నిరుపేదలుగా మారే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. గత బీఆర్ఎస్ హయాంలో జరిగిన అలైన్మెంట్ను గత ప్రతిపక్ష హోదాలో ఉన్న కాంగ్రెస్ ఎన్నికలకు త్రిబుల్ ఆర్ సమస్యను వాడుకొని అధికారంలోకి రాగానే అలైన్మెంట్ మార్చుతామని హామీ ఇచ్చి ఇచ్చిన హామీని మర్చిపోయ్యరన్నారు. ఇప్పుడు రైతులకు మొండి చేయి చూపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి రైతాంగానికి నంగనాచి మాటలు చెప్పడం తప్ప చేసింది శూన్యం అన్నారు. ఈ పరిస్థితులలో రైతులకు తగిన న్యాయం చేయాలని నిర్వాసితుల సమస్యను ప్రభుత్వం ఉన్నత స్థాయిలో రైతులతో సమీక్షించాలని రైతుల గోస వినాలని సిపిఎం డిమాండ్



చేస్తుందన్నారు. ఈ డిమాండ్ పై సమస్త రైతాంగాన్ని కదిలిస్తూ ఈనెల 6న ఎచ్ఎండిఏ కార్యాలయం ముందు నిర్వహించే మహా ధర్నాను జయప్రదం చేయాలని రాష్ట్రవ్యాప్తంగా త్రిబుల్ ఆర్ సమస్య ఉన్న ఎనిమిది జిల్లాల నుండి రైతులు స్వచ్ఛందంగా అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరు బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జల్లెల పెంటయ్య, బూరుగు కృష్ణారెడ్డి గుంటోజు శ్రీనివాసచారి, జిల్లా కమిటీ సభ్యులు సిర్పంగి స్వామి, దయ్యాల నరసింహ, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, మాయ కృష్ణ, బొల్లు యాదగిరి, మద్దెల రాజయ్య, ఎండి పాష, బొడ్డుపల్లి వెంకటేష్, గంగదేవి సైదులు, దోడ యాదిరెడ్డి మద్దేపూరం రాజు బోలగాని జయరాములు, ఎంఎ ఇక్బాల్, వనం ఉపేందర్, గడ్డం వెంకటేష్, రాగీరు కిష్టయ్య, కోట రామచంద్రారెడ్డి, పైళ్ళ గణపతిరెడ్డి పాల్గొన్నారు.

# బుద్ధుని సందేశం శాంతి సమానత్వం సహనానికి ప్రాతినిధ్యం

బైంసా అక్టోబర్ 3 అమృత్ తెలంగాణ బైంసా మండలం తిమ్మాపూర్ గ్రామంలో దమ్మ బైంసాచక్ర పరివర్తన దినోత్సవంను బీమ్ సేన యూత్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో చాలా ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన దళిత బహుజన నాయకులు చాకిటి లస్మన్న మాట్లాడుతూ బుద్ధిని బోధనాలు శాంతి సమానత్వం సహనానికి నిదర్శనమని ఆయన అన్నారు. ప్రపంచానికి శాంతిని ప్రబోధించిన గౌతమ్ బుద్ధుని అడుగుజాడలో ప్రతి ఒక్కరు నడవాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యులు చాకిటి అశోక్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనంతుల సంతోష్ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు దుబాయ్ శీను గ్రామది కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి బి శ్రీనివాస్ అనంతుల నిఖిల్ చాకిటి బి గోపి, చాకేటి దయాకర్, ముత్తన్న, భూషణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు



తిమ్మాపూర్ లో చక్ర పరివర్తన దినోత్సవన్ని ఘనంగా జరుపుకున్న దళిత నాయకులు


# కెస్లపూర్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా మాల సంక్షేమ సంఘం కమిటీ

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ కెస్లపూర్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా మాల సంక్షేమ సంఘం కమిటీ ఆదిలాబాద్ జిల్లా తరపున హాజరయినవారు కొప్పుల రమేశ్ అధ్యక్షులు,బొబ్బిలి సుధాకర్ జనరల్ secretory ,గౌరవఅధ్యక్షులు సింగరి అశోక్,వ్యవస్థాపక అధ్యక్షులు బెరదేవన్న,ఉద్యోగ నాయకులు బుచ్చిబాబు, కాటం రమేశ్,థౌటి అశన్నా ,ఇంద్రవెల్లి ఆధ్యక్షుడు సంతపూరి రాజేశ్వర్ ,అంబేడ్కర్ సంఘ ఇంద్రవెల్లి మండల నాయకులు మరియు కెస్లగూదా (M) మహిళలు యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# సిబ్బంది ప్రతి ఒక్కరు ఎన్నికలకు పూర్తి సంసిద్ధమై ఉండాలి.

విధులలో క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరి.
గంజాయి, మాదకద్రవ్యాలను జిల్లాలో రూపుమాపే దిశగా కృషి చేయాలి
రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఉండాలి.
పోలీస్ స్టేషన్ పరిశుభ్రత, 5 S విధానాన్ని అమలు చేయాలి.
కేసుల దర్యాప్తు, నేర పరిశోధన లో బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా ఉండాలి.
పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వివరించాలి.
స్టేషన్ సిబ్బంది విధులను సక్రమంగా పర్యవేక్షించాలి.
బజార్హత్నూర్ పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా తనిఖీ.
జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్





**అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి**

పోలీస్ సిబ్బంది ప్రతి ఒక్కరూ సమయపాలన, క్రమశిక్షణ తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలియజేశారు. కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. స్టేషన్ సిబ్బంది నిర్వహిస్తున్న విధులను ప్రతిరోజు క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని పోలీస్ స్టేషన్ పరిసరాలు పరిశుభ్రతతో ఉంచుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరించాలని, సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే దిశగా కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పూర్తిగా పరిశీలించి పోలీస్ స్టేషన్లో ఉన్న వాహనాలను పరిశీలించి వాటి కేసుల వివరాలు తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఎలాంటి పెండెన్సు లేకుండా ఉండాలని తెలిపారు. కేసులో దర్యాప్తు, నేర పరిశోధన పై పురోగతి సాధించాలని, నాణ్యమైన దర్యాప్తు నిర్వహించి బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా నివేదికలను పూర్తి చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ నిర్వహణలో 5%ూ% విధానాన్ని అమలు చేయాలని సూచించారు. రానున్నది ఎన్నికల సమయం ప్రతి గ్రామాన వీపీఓ విధానాన్ని కచ్చితంగా అమలు చేసి, సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకొని, ఎలాంటి ఆసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా ప్రతిష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామస్తులతో సమావేశాలు నిర్వహించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించి సైబర్ క్రైమ్, డిజిటల్ ఫ్రాడ్, గంజాయి, మాదకద్రవ్యాల వినియోగం వాటి వల్ల కలుగు అనర్ధాల పై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. యువత, మారుమూల గ్రామీణ ప్రాంత ప్రజలు చెడు వ్యసనాల బారిన పడకుండా, చదువు పై ఉన్న ఆవశ్యకతను తెలియజేసే ఉన్నత చదువులు అభ్యసించేలా ప్రోత్సహించాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు పోలీసులపై నమ్మకం పెంపొందించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, బోత్ సిఐ ఏ వెంకటేశ్వరరావు, బజార్హత్నూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆపద సమయంలో అతివలకు అండగా ఆదిలాబాద్ షి టీం బృందం

మహిళలు,చిన్నారుల భద్రత సురక్షత ముఖ్యం.
ఈనెల లో ఆకతాయిల వేధింపుల పై ప్రత్యేక దృష్టి సారింపు.
దుర్గా నవరాత్రి ఉత్సవాలలో ప్రత్యేక పాత్ర పోషిస్తున్న షీ టీం బృందం.
మహిళలను వేధించిన, మహిళల సమస్యల కై అందుబాటులో ఆదిలాబాద్ షీ టీం
20 అవగాహన కార్యక్రమాల నిర్వహణ
గత నెలలో 119 సార్లు హాట్స్పాట్ ల తనిఖీ.
24 ఈ పెట్టి కేసుల నమోదు.
6 కౌన్సిలింగ్ నిర్వహించి సమస్య పరిష్కారం.
నిన్న సాయంత్రం పట్టణం లో 9 మంది పై, 9 రెడ్ హ్యాండ్ కేసులు మావల పోలీస్ స్టేషన్ లో నమోదు
జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : ఆపద సమయంలో అతివలకు అండగా ఆదిలాబాద్ షి టీం బృందం 24 గంటలు అందుబాటులో ఉంటూ సేవలందిస్తుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలియజేశారు. ఆదిలాబాద్ జిల్లాలో మహిళలు, చిన్నారుల భద్రతకై, రక్షణకై ఆదిలాబాద్ జిల్లా షీ టీం బృందం అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తూ ప్రజల రక్షణకై విధులను నిర్వర్తిస్తుందని, ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దుర్గా నవరాత్రి ఉత్సవాలలో రాత్రి సమయాలలో ఆకతాయిలు అల్లరి చేస్తూ మహిళలను వేధించిన సందర్భాలలో రెడ్ హ్యాండెడ్ గా ఈ నెలలో 16 కేసులు నమోదు చేసినట్లు, షీ టీం బృందం ప్రత్యేకంగా రాత్రి సమయాలలో రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాలలో సంచరిస్తూ మహిళలను వేధిస్తున్న వారిపై దృష్టి సారించిందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఆదిలాబాద్ షీ టీం బృందాలు యువతులకు, విద్యార్థిని విద్యార్థులకు, పని స్థలాలలో మహిళలకు ప్రత్యేకంగా 20 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి చైతన్య పరచడం జరుగుతుంది. ఈ సందర్భంగా సెప్టెంబర్ నెలలో షీ టీం బృందాల ద్వారా 24 ఈ పెట్టీ కేసుల నమోదు చేయడం జరిగిందని తెలిపారు. షీ టీం బృందాలు నెల రోజులలో జిల్లా వ్యాప్తంగా 119 హాట్స్పాట్ల లో తనిఖీ చేయడం జరిగింది, పలు గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. షి టీం బృందం సభ్యులు చకచక్యంగా వ్యవహరిస్తూ నవరాత్రి ఉత్సవాలలో ప్రత్యేక బృందం చే మహిళలకు రక్షణగా, మహిళలు వేధింపులకు గురికాకుండా అడ్డుపడుతూ ఆకతాయిల పట్ల చట్టపరంగా వ్యవహరిస్తూ ఉందని తెలిపారు. 6 కౌన్సిలింగ్ ల ద్వారా కేసులలో పరిష్కారం చూపబడింది అని తెలిపారు. ఆపత్కాల సమయంలో ఆదిలాబాద్ షి టీం బృందాల ను సంప్రదించాలంటే 8712659953 నంబర్కు ఫోన్ ద్వారా సంప్రదించాలన్నారు. 5 గ్రామాలలో కార్యక్రమాలు నిర్వహించి మహిళల పట్ల జరిగే నేరాలపై,చైల్డ్ మ్యారేజ్, సైబర్ నేరాలపై, సోషల్ మీడియా నేరాలపై, చిన్నారులకు గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ లపై అవగాహనలు కల్పించి చైతన్యపరచడం జరిగిందని తెలియజేశారు. ఈ నెలలో మహిళల సమస్యలతో దాదాపు 31 మొబైల్ ఫోన్ కాల్స్ వచ్చినట్లు వారికి తగిన సమస్య పరిష్కారానికి కృషి చేసినట్లు తెలిపారు. షీ టీం బృంద సభ్యులు ఏఎస్ఐ బి సుశీల, హెడ్ కానిస్టేబుల్ వాణిశ్రీ, మహిళా సిబ్బంది షీ టీం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

9 మంది ఆకతాయిలపై మావల పోలీస్ స్టేషన్లో 9 కేసులు నమోదు.

నిన్న ఒక్కరోజే దసరా సందర్భంగా రాత్రి సమయంలో దస్నాపూర్ ప్రాంతంలో మహిళలను వేధించిన, ఆకతాయి చేష్టలు చేసిన 9 మంది యువకులపై మావల పోలీస్ స్టేషన్ నందు 9 కేసులు నమోదు చేయబడినట్లు తెలిపారు.

వారి వివరాలు

1) షిండే రాహుల్ s/o రామచంద్ర,
2) యోగేష్ s/o గుణవంత్ రావు
3) పద్మశాలి విట్టల్ s/o రాజు
4) షిండే నితిన్ s/o మారుతి.
5) అడలోలు నరేష్ s/o సుధాకర్.
6) రోహిత్ s/o సేతులాల్.
7) బొంపల్లి ప్రసాద్ s/o పుచ్చయ్య.
8) షేక్ పరవేష్ s/o మొబీన్.
9) ధూత్రి పరమేశ్వర్ s/o సంతోష్.

వీరందరూ ఆదిలాబాద్ పట్టణానికి చెందిన వారిని వీరిపై మావల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయిందని తెలిపారు.

అదేవిధంగా రెండు రోజుల క్రితం ఆదిలాబాద్ నుండి కేలాపూర్ వెళ్లే పాదయాత్ర సమయంలో మహిళను వేధించిన వ్యక్తి

10) మడావి ధత్తు s/o రాథోడ్. పై కేసు నమోదు చేయడం జరిగింది అని తెలిపారు. మహిళలకు, చిన్నారులకు రక్షణగా ఆదిలాబాద్ పోలీస్ వ్యవస్థ 24 గంటలు అందుబాటులో ఉంటూ సేవలందిస్తుందని హామీ ఇచ్చారు.

# ప్రజలకు ఇబ్బందులు కలిగించిన వ్యక్తిపై కేసు నమోదు.

రోడ్లపై పుట్టినరోజు వేడుకలు నిషేధం. జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు.
నిందితుడు మహాకాళి అజయ్ మరియు కొందరి వ్యక్తులపై పబ్లిక్ న్యూసెన్స్, 30 పోలీస్ యాక్ట్ ఉల్లంఘన,
అనుమతులు లేకుండా మీటింగ్ నిర్వహించిన సెక్షన్లతో మావల పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు.
30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నందున ముందస్తు అనుమతులు తప్పనిసరి.
వివరాలను వెల్లడించిన ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి.

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : గత నెల 19వ తారీఖున న్యూ హౌసింగ్ బోర్డ్ కాలనీ నందు అనుమతులు లేకుండా షెల్కే అజయ్ ఏ మహాకల్ అజయ్ అనే వ్యక్తి అనుమతులు లేకుండా రోడ్డుపై పుట్టినరోజు వేడుకలు నిర్వహించిన కారణంగా అతనిపై మరియు అతని అనుచరులపై మావల పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయబడిందని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి వివరాలను వెల్లడించారు. గత నెల 19వ తారీఖున అనుమతులు లేకుండా రోడ్డుపై అతని పుట్టినరోజు వేడుకలను పబ్లిక్ న్యూసెన్స్ మరియు రోడ్డును అడ్డుకోవడం, అనుమతులు లేకుండా టపాసులు కాల్చడం, అరుపులు శబ్దాలతో చుట్టుపక్కల ప్రజలకు ఇబ్బందులు కలిగించిన కారణంగా ఈ ఘటనపై ఈరోజు మావల పోలీస్ స్టేషన్ నందు క్రైమ్ నెంబర్ 528/2025, %బ/ంవఫ 126(2), 292, 226 తీ/ష% (3)(5), సెక్షన్ల కింద కేసు నమోదు చేయడం జరిగింది అని తెలిపారు. ప్రజా ప్రదేశాలలో అనుమతులు లేకుండా పుట్టినరోజు వేడుకలు చేయడం ప్రజలకు ఇబ్బందులు కలిగించడం లాంటివి చట్ట విరుద్ధమని తెలిపారు. ఒకరి పుట్టినరోజు వేడుకలు ఇతరులకు ఇబ్బందులు కలగకుండా ఉండాలని తమ ఇంటి వద్ద వేడుకలను నిర్వహించుకుంటే మంచిదని తెలియజేశారు. మహాకాళి గ్రూప్, టైగర్ గ్రూప్, ఈగల్ గ్రూప్, యువశక్తి గ్రూప్ అంటూ కొందరు తమ గ్రూపు అధ్యక్షుల పుట్టినరోజు వేడుకలను రోడ్లపై నిర్వహిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగించడం, 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నందున వాటి ఉల్లంఘనలకు, రోడ్డుపై ఉన్న వాహనదారులకు ఇబ్బందులు కలిగించడం, చట్ట ప్రకారం కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు. పబ్లిక్ స్థలాలలో పుట్టినరోజు వేడుకలలో టపాసులు కాల్చడానికి అనుమతులు లేవు ముఖ్యంగా ఫైర్ క్రాకర్స్, కోల్డ్ ఫైర్ క్రాకర్స్ అంటూ టపాసులు




కాల్చిన వారిపై, పేపర్లు చల్లడం, ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తప్పవన్నారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు రౌడీయిజంపై,గ్యాంగ్స్టర్ల పై, భూమాఫియా దార్లపై, గంజాయి పై ఉక్కు పాదం మోపుతున్నట్లు ఎంతటి వారినైనా ఉపేక్షించకుండా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటున్నట్లు ప్రజలు ఎలాంటి సమాచారం ఉన్న జిల్లా పోలీస్ యంత్రాంగానికి తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మావల సీఐ కర్ర స్వామి, ఎస్సైలు ఎల్ ప్రవీణ్, రాజశేఖర్ రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# ఉట్నూర్ నందు 48 మందిపై కేసు.

పథకం ప్రకారం గుడిసె స్థలాన్ని కబ్జా చేసేందుకు యత్నించిన నిందితులు,
అందులో ఏడుగురు రిమాండ్.
బాధితుని పై దాడి చేసి, గుడిసె కూల్చివేసి, సీసీటీవీ కెమెరాలను ధ్వంసం చేసిన నిందితులు.
ఆపడానికి ఎత్నించిన పోలీసులపై దాడి కీ పాల్పడ్డ నిందితులు.
ఉట్నూర్ సిఐ మడావి ప్రసాద్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఉట్నూరు హనుమాన్నగర్కు చెందిన జాధవ్ మేఘనాథ్ అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు, బనోత్ జగన్ మరియు అనుచరులు అక్రమంగా తన ఇల్లు, కిరాణా షాప్ను దక్కించుకోవాలనే దురుఉద్దేశంతో కర్రలు, రాళ్లు, గత్తెలతో దాడి చేశారు. ఈ సంఘటనలో వారి గుడిసెను ధ్వంసం చేయడంతో పాటు, సీసీటీవీ కెమెరాలను కూడా పాడుచేశారు. దాడిలో ఫిర్యాదుదారుని కుమార్తెకు గాయమైంది. సుమారు రూ.50,000 విలువైన నష్టం సంభవించినట్లు ఫిర్యాదుదారు పేర్కొన్నారు. అని ఉట్నూర్ సిఐ మడావి ప్రసాద్ తెలిపారు. నిందితులు బాధితుని స్థలంలో జెండా పాతడానికి ప్రయత్నించగా, బాధితుడు అడ్డుకోవడానికి ఎత్నించిన, బాధితుని పై బూతులు తిడుతూ రాళ్లతో కొడుతూ దాడికి పాల్పడ్డారు అనే విషయాన్ని తెలిపారు. ఈ సంఘటనలో పోలీసులు పరిస్థితిని అదుపు చేయడానికి వెళ్లినప్పుడు, నిందితులు పోలీసులపై కూడా దాడి చేసినట్లు తెలిపారు. ఈ మేరకు ఉట్నూరు పోలీస్స్టేషన్లో బనోత్ జగన్, బానోత్ గణేష్, నునావత్ భీముడు, ఆడే విజయ్ కుమార్, పద్మావత్ యశ్వంతరావు, రాథోడ్ రవీందర్, పద్మావత్ ఓంకార్ మరియు 41 మంది పై వివిధ చట్టపరమైన సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. మిగిలిన నిందితులను పట్టుకోవడానికి ప్రత్యేక చర్యలు కొనసాగుతున్నాయి. అందులో నుండి పైన పేర్కొన్న ఏడుగురిని ఈ రోజు రిమాండ్ చేశామని ఉట్నూర్ సిఐ మడావి ప్రసాద్ గారు తెలియజేశారు.

# హస్తం జోరు కాంగ్రెస్ గూటికి జన నీరాజనం

కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఏఐసిసి విచార్ విభాగ్ రాష్ట్ర కోఆర్డినేటర్ తుల అరుణ్
సోనాల మండలంలోని సాకేర గ్రామానికి చెందిన పలువురు నాయకులను తుల అరుణ్ గారు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు





అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ ఈ సందర్భంగా కాంగ్రెస్ గూటికి చేరిన నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ అని కాంగ్రెస్ పార్టీ తోటే అభివృద్ధి జరుగుతుందని, మా గ్రామానికి 16 ఇల్లు ఇచ్చి అభివృద్ధి పదం వైపు తీసుకెళ్తున్నారని , అదేవిధంగా, సన్న బియ్యంతో ప్రజలకు కడుపునిండా అన్నం పెడుతుందని, రేషన్ కార్డులు ఇవ్వడం ఎంతో సంతోషమని రేవంత్ రెడ్డి గారు ప్రజా పాలన తో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా మారారని, రాబోయే స్థానిక సంస్థల్లో పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేస్తామని తెలిపారు సందర్భంగా లింభాజీ, రంజిత్, గజ్జు, కార్తీక్, విజయ్ కుమార్, పండిత్, కృష్ణ, అనిల్, వంశీ, బలిరాం, సంజీవ్, ధనరాజ్, రహమ, నరేష్, హిమబిందు, గంగు భాయ్, సునీత పార్టీలో చేరారు అనంతరం వారందరూ కలిసి, తుల అరుణ్ గారిని శాలువాతో సత్కరించారు,ఇట్టి కార్యక్రమంలో సోషల్



మీడియా జిల్లా కన్వీనర్, రమేష్ బత్తుల, సీనియర్ నాయకులు, గాజుల పోతన్న, కసిరే పోతన్న, విజయ్ భాస్కర్ రెడ్డి, జ్ఞానేశ్వర్, మాధవరావు పటేల్, కాకాజీ, రామ్ చందర్, జ్ఞానేశ్వర్, సుదర్శన్, అమృత్ రావు, బాబురావు, జాలం సింగ్, సురేష్, రాందాస్, పాల్గొన్నారు

# పోరాట ఫలితమే నైబర్ హుడ్ సెంటర్స్ సిబ్బందికి వేతనాల పెంపు




భువనగిరి: అమృత్ తెలంగాణ: రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరా క్రాంతి పథకం ఆధ్వర్యంలో నడుస్తున్న నైబర్ హుడ్ సెంటర్లలో పని చేస్తున్న సిబ్బందికి వేతనాలు పెంచుతు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడం పట్ల వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్పీఆర్డీ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ హర్షం ప్రకటించింది. శుక్రవారం స్థానిక సుందరయ్య భవన్లో జరిగిన సమావేశంలో ఎంపీ ఆర్డీ జిల్లా అధ్యక్షులు సురుపంగ ప్రకాష్, ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ మాట్లాడారు. వేతనాల పెంపు, హెచ్ ఆర్ పాలసీ అమలు కోసం, రెగ్యులరైజ్ చేయాలని 2024 నుండి ఎన్ టి ఆర్ డి ఆధ్వర్యంలో దశల వారీగా ఆందోళన పోరాటాలు నిర్వహించామన్నారు.

# స్థానిక ఎన్నికలపైనే గ్రామాల్లో చర్చ




తంగళ్ళపల్లి: అమృత్ తెలంగాణ: రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఇక గ్రామాల్లో స్థానిక సంస్థలు ఎన్నికలపై దృష్టి పెట్టారు. ఈ నెలలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై గ్రామాల్లో జోరుగా చర్చ సాగుతోంది. ఏ పార్టీ నాయకుల నోట విన్నా నేను సర్పంచిగా పోటీ చేస్తాను, నేను ఎంపీటీసీగా పోటీ చేస్తాను, నేను జెడ్పిటిసి గా పోటీ చేస్తాను మాకు ఈసారి రిజర్వేషన్లు అనుకూలించాయి, మాకు కాస్త సహకరించండి..ఈసారి మాకు ఓటేసి గెలిపించండి అంటూ గ్రామాల్లో ఆశావాహులు తమ జోరును కొనసాగిస్తున్నారు. రిజర్వేషన్లు ఈ స్థానిక సంస్థల్లో సర్పంచ్,ఎంపీటీసీ, జెడ్పిటిసి స్థానాలలో కొందరికి అనుకూలంగా రిజర్వేషన్లు రావడంతో ఉత్సాహంగా గ్రామాల్లో పోటీగా ప్రచారం కొనసాగించుకుంటున్నారు. మండలంలో గత పది సంవత్సరాల నుండి రాజకీయ నాయకులుగా ఉన్న ప్రజాప్రతినిధులుగా ఉన్నవారికీ రిజర్వేషన్లు అనుకూలించకపోవడంతో నిరుత్సాహంగా ఉన్నారు. మరోవైపు బీసీ రిజర్వేషన్ 42% పెంచుతున్నట్లు అసెంబ్లీలో తీర్మానం చేపట్టి ఇప్పటికే గవర్నర్కు ఆమోదం కోసం వేచి చూస్తున్నా ప్రభుత్వానికి గత వారం రోజుల క్రితం బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ స్థానిక సంస్థల ఎన్నికలపై కొన్ని వ్యాఖ్యలు చేయడంతో గ్రామాల్లో, సోషల్ మీడియాలో చర్చ జరుగుతుంది. అభ్యర్థులు ఆలోచనలో పడ్డారు. ఎన్నికలు జరుగుతాయా లేక జరిగిన వాటిని రద్దు చేస్తారా లేక వాయిదా పడతాయా అనే ఆలోచనలు అందరి మదిలో మెదులుతున్నాయ.స్థానిక సంస్థలో పోటీ చేసేందుకు సిద్ధమవుతున్న నాయకుల్లో గుబులు రేపుతున్న ప్రశ్నలు. జిల్లాలోని ఏ గ్రామంలో చూసినా వీటి గురించే చర్చ జరుగుతుంది. ఎవరికి వారే అంచనాలు వేసుకుంటున్నారు. ఇప్పటికే స్థానిక సంస్థలకు పోటీ చేసేందుకు సిద్ధమవుతున్న నాయకులల్లో భయం పట్టుకుంది. ఈనెల 8న హైకోర్టులో స్థానిక సంస్థలపై వెలువడనున్న తీర్పు పైనే ఆధారపడి ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనని ఆలోచనలో పడ్డారు. కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు ఇతర పార్టీ నాయకులు కూడా రిజర్వేషన్లు కాస్త మారుతాయన్న అంశంపైనే చర్చించు కుంటున్నారు. బీసీల రిజర్వేషన్ను తగ్గించి ఎన్నికలు నిర్వహించాలని కోర్టు తీర్పునిస్తే మరి కొంతమంది ఆశావాహుల్లో ఆశలు పుట్టుకొస్తాయని ఎవరికివారు అంచనాలు వేసుకుంటున్నారు.

**ఆవిరైన ఆశావాహుల ఆశలు**

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఐదేండ్లు రిజర్వేషన్లు ఉంటాయని ప్రకటించడంతో గ్రామాల్లో గతంలో హడావుడి చేసిన నాయకులకు ప్రభుత్వం షాక్ ఇచ్చింది. గత 2019 స్థానిక సంస్థల రిజర్వేషన్లకు భిన్నంగా రిజర్వేషన్లు మారాయి. ఆశావాహుల ఆశలు ఆవిరయ్యాయి.బీసీ రిజర్వేషన్లు పెంచుతామని కాంగ్రెస్ ఎన్నికలు ఇచ్చిన హామీ అమలు చేస్తూ ఒక ప్రత్యేక జి ఓ నువ్వు కూడా పాస్ చేసింది. దీంతో బీసీలకు రిజర్వేషన్లు పెరగడంతో మరింతగా ఆశావాహులు పెరిగారు.

**స్థానిక సంస్థల చర్చలే ప్రధాన అంశం**

జిల్లాలోని ఏ గ్రామంలో చూసినా ఇప్పుడు ఆయా పార్టీల నాయకుల్లో మా పార్టీలో మా వర్గం నుంచి పలాన వ్యక్తి సర్పంచ్ అభ్యర్థి,పలాన వ్యక్తి ఎంపీటీసీ అభ్యర్థి అన్న మాటలు వినిపిస్తున్నాయి.రియల్ ఎస్టేట్ వ్యా పారం మందగించడంతో నాయకులు, కార్యకర్తలు అంతా ఖాళీగానే ఉన్నారు. వీరంతా ఇప్పుడు స్థానికసంస్థలు ఎన్నికలు ఎప్పుడు వస్తాయి, వస్తే ఎలా వివరించాలనే ఆలోచనలో పడ్డ నాయకులకు ఆశావాహులకు ఎన్నికల తేదీని కూడా రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. దీంతో

ఆశావాహుల్లో మరింత ఉత్సాహం పెరిగింది. ఈ స్థానిక సంస్థల ఎన్నికలను ప్రభుత్వం ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికలకు రెండు విడుదల, సర్పంచ్ వార్డు సభ్యులకు మూడు విడతల్లో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో కొద్దిరోజుల గడువు మాత్రమే ఉండడంతో ఆశావాహులు గ్రామాల్లో ఇప్పటికే ప్రచారాన్ని ముమ్మరం చేశారు.

## మహాత్మా గాంధీజీ కలలకు అనుగుణంగా ప్రధాని మోడీ సుపరిపాలన అందిస్తున్నారని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు



అమృత్ తెలంగాణ: గురువారం గాంధీ,జీ లాల్ బహదూర్ శాస్త్రి జయంతిల సందర్భంగా వారి చిత్రపటానికి నివాళులర్పించారు. ఆర్యవైశ్య సంఘం సభ్యుల విజ్ఞప్తి మేరకు స్థానిక గాంధీచౌక్ సుందరీకరణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రపంచానికి మార్గదర్శకులుగా గాంధీజీ, లాల్ బహుదూర్ శాస్త్రి జీ నిలిచారని కొనియాడారు

## చందాపూర్‌లో అగ్ని ప్రమాదం

తొగుట:అమృత్ తెలంగాణ: పండుగ పూట వంట చేస్తుండగా గ్యాస్ లేకేజ్ తో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం జరిగింది. గురువారం మండలంలోని చందాపూర్ గ్రామంలో బెజ గామ నర్సయ్య ఇంట్లో పండగ రోజు ఉదయం సమయం వంట చేస్తుండగా గ్యాస్ లికేజ్ వల్ల ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వెంటనే అప్రమత్తం అయిన కుటుంబ సభ్యులు బయటకు పరుగులు తీశారు. గ్యాస్ మంటలు పక్కనే ఉన్న ఫ్రిడ్జి మీదికి వ్యాపించడంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. అగ్ని మాపక సిబ్బందికి సమాచారం అందించారు. వారు మంటలను అర్పివేశారు. అగ్ని ప్రమాదం వల్ల ఫ్రిడ్జితో పాటు బియ్యం, బట్టలు, వంట సామాగ్రి మొత్తం తగల బడ్డాయి. వాటి విలు వ దాదాపు రూ. 1 లక్ష వరకు నష్టం జరిగిందని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు నర్సయ్య కోరాడు. ఇల్లు కాలిపోవడం ఇబ్బందిగా మారిందన్నారు. విషయం తెలుసుకున్న రెవిన్యూ సిబ్బంది సంఘటన స్థలాన్ని పరిశీలించారు. పంచనామా నిర్వహించి ఉన్నత ఆధికారులకు నివేదిక అందిస్తామని తెలిపారు. ప్రాణాపాయం నుండి బయట పడ్డారు కాని తినడానికి తిండి లేక పండగ పూట పస్తులు ఉండవలసిన దుస్థితి ఏర్పడింది.

## జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ వినూత్న ఆలోచనతో ఆవిష్కృతమైన కమ్యూనిటీ బతుకమ్మ లో భాగంగా ముధోల్ కమ్యూనిటీ బతుకమ్మ లో పాల్గొన్నారు



అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి: నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల తన వినూత్న ఆలోచనతో కమ్యూనిటీ బతుకమ్మ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇప్పుడు ఈ కార్యక్రమం జిల్లాలో విశేష ఆదరణ పొందుతూ, ఒక సరికొత్త ప్రజా చైతన్య వేదికగా మారింది. సంప్రదాయ బతుకమ్మ పండుగను సమాజంలో అవగాహన కార్యక్రమాలతో అనుసంధానించడం ద్వారా పోలీసింగ్‌లో,ఒక కొత్త అధ్యాయానికి నాంది పలికింది. మహిళలు బతుకమ్మ ఆడుతూ బతుకమ్మ ఆడుతూ వారికి సైబర్ క్రైమ్‌ల నుండి జాగ్రత్తలు, మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే ప్రమాదాలు, గంజాయి మరియు కల్తీ మద్యం సేవనంపై నిషేధం, రోడ్డు భద్రతా నియమాల ప్రాముఖ్యత, మహిళా రక్షణ కోసం హెల్ప్‌లైన్ నంబర్లు, సీసీ కెమెరాల ప్రాధాన్యత, మైనర్ డ్రైవింగ్, వంటి అంశాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తున్నారు.


## కెల్విన్ క్లైయిన్ ఇన్నర్‌తో రెచ్చిపోయిన బ్యూటీ




కపూర్ గాళ్స్ అనగానే సోనమ్ కపూర్, జాన్వీ కపూర్, ఖుషీ కపూర్ అంటూ కొందరు గుర్తుకు వస్తారు కపూర్ గాళ్స్ అనగానే సోనమ్ కపూర్, జాన్వీ కపూర్, ఖుషీ కపూర్ అంటూ కొందరు గుర్తుకు వస్తారు. కానీ బాలీవుడ్ లో కపూర్‌ల కుటుంబంతో సంబంధం లేకుండానే మరో కపూర్ గాళ్ నటిగా రాణిస్తోంది. ఫ్యాషన్ అండ్ మోడలింగ్ ప్రపంచంలో తనదైన ముద్ర వేసిన ఈ బ్యూటీ భవిష్యత్ లో పెద్ద స్టార్ అవ్వాలని కలలు గంటోంది. ఇక ఆకాంక్ష సోషల్ మీడియా పోస్టులకు భారీ ఫాలోయింగ్ ఉంది. ఆకాంక్ష రంజన్ కపూర్ బాలీవుడ్ లో అప్ కమింగ్ స్టార్. గిల్టీ (2020) చిత్రంతో సినీ రంగ ప్రవేశం చేసిన ఈ బ్యూటీ ఆరంగేట్రమే ఫిల్మ్‌ఫేర్ %ఋ% అవార్డుల నామినేషన్‌ను అందుకుంది. నెట్‌ఫ్లిక్స్ సిరీస్ రే (2021)తో ఓటీటీ రంగంలోకి ప్రవేశించింది. ఆకాంక్ష తండ్రి శశి రంజన్ అనుష్క రంజన్ అనే అక్క ఉంది. తను కూడా నటి. జమ్నాబాయి నర్సీ స్కూల్ నుండి పాఠశాల విద్యను పూర్తి చేసిన తర్వాత, ఆకాన్షా విస్లింగ్ వుడ్స్ నుండి యాక్టింగ్ డిప్లొమాను అభ్యసించింది. .సింగిల్ గానా? ఆకాంక్ష కపూర్ తన కెరీర్‌ను 2019లో టెలివిజన్ ఫ్యాషన్ సిరీస్ డీకోడెడ్‌తో ప్రారంభించింది. ఆ తర్వాత 'తేరే దో నైనా' అనే మ్యూజిక్ వీడియోలో అపరశక్తి ఖురానాతో కలిసి కనిపించింది. 2020లో నెట్‌ఫ్లిక్స్ చిత్రం గిల్టీతో సినీ రంగ ప్రవేశం చేసింది. ఈ చిత్రంలో అత్యాచార బాధితురాలిగా కనిపించింది. ఆకాంక్ష నటనకు ఉత్తమ సహాయ నటి (మహిళ)గా నామినేషన్ దక్కించుకుంది. తర్వాత 2021 నెట్‌ఫ్లిక్స్ సిరీస్ రేతో తన వెబ్ ప్రపంచంలోకి ప్రవేశించింది. ఈ సిరీస్‌లో హర్షవర్ధన్ కపూర్ సరసన కనిపించింది. ఆమె తదుపరి సంగీత వీడియో 'హమ్ హి హమ్ దే'లో ఆషిమ్ గులాటీతో కలిసి కనిపించింది. ఆ తర్వాత రాజ్‌కుమార్ రావ్, రాధికా ఆప్టే మరియు హుమా ఖురేషీలతో కలిసి 'మోనికా, ఓ మై డార్లింగ్'లో కనిపించింది. ఆకాంక్ష నటించిన రెండవ చిత్రమిది. ఇది విమర్శకులు సినీ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. ఆకాంక్ష నటిగా షైన్ అయింది. తనకంటూ ఓ ప్రత్యేక మార్గాన్ని ఏర్పరుచుకునేందుకు ఆకాంక్ష హార్డ్ వర్క్ చేస్తోంది. ప్రస్తుతం మాయా వన్ అనే చిత్రంలో నటిస్తోంది.

## మళ్లీ షూటింగ్ కు సిద్ధమవుతున్న మహేష్


ఆర్ఆర్ఆర్ తర్వాత దర్శకధీరుడు రాజమౌళి, సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ఎస్ఎస్ఎంబీ29 టైటిల్ తో తెరకెక్కుతున్న ఈ సినిమా కోసం దేశం మొత్తం ఎదురుచూస్తుంది. ఇప్పటికే ఈ ప్రాజెక్టుపై అంచనాలు తారా స్థాయిలో ఉండగా, ప్రపంచ వ్యాప్తంగా సంచలనాలు సృష్టించేలా రాజమౌళి దీన్ని తెరకెక్కిస్తున్నారు. కనీసం సినిమాను అనౌన్స్ కూడా చేయకుండానే ఎస్ఎస్ఎంబీ29ను మొదలుపెట్టి సెట్స్ పైకి తీసుకెళ్లి ఆల్రెడీ రెండు షెడ్యూల్స్ ను కూడా పూర్తి చేశారు రాజమౌళి. రెండు షెడ్యూల్స్ షూటింగ్ అయిపోయాక షూటింగ్ కు కాస్త గ్యాప్ ఇచ్చింది చిత్ర యూనిట్. ఈ గ్యాప్ లో ప్రియాంక చోప్రా మళ్లీ యూఎస్ వెళ్లగా రాజమౌళి తన డాక్యుమెంటరీ ఆర్ఆర్ఆర్: బిహైండ్ అండ్ బియాండ్ ప్రమోషన్స్ కోసం జపాన్ వెళ్లారు. ఇక హీరో మహేష్ బాబు తన ఫ్యామిలీతో కలిసి వెకేషన్ కోసం రోమ్ కు వెళ్లారు. వెకేషన్ కు వెళ్తూ ఎయిర్‌పోర్టులో మహేష్ తన పాస్‌పోర్ట్‌ను అక్కడున్న ఫోటోగ్రాఫర్లకు చూపించిన



వీడియో నెటిజన్లను ఆక్టటుకోవడంతో పాటూ నెట్టింట వైరల్ కూడా అయింది. అయితే ఇప్పుడు మహేష్ తన వెకేషన్ ను ముగించేసుకుని తిరిగి హైదరాబాద్ చేరుకున్నారు. హైదరాబాద్ కు వచ్చిన మహేష్ ఇప్పుడు మళ్లీ రాజమౌళి తో కలిసి సెట్స్ లో జాయిన్ అవడానికి రెడీగా ఉన్నారు. త్వరలోనే ఎస్ఎస్ఎంబీ29కు సంబంధించిన నెక్ట్స్ షెడ్యూల్ మొదలయ్యే అవకాశాలు కూడా ఉన్నాయి. ఈ సినిమాకు విజయేంద్ర ప్రసాద్ కథను అందించగా, ఫారెస్ట్ అడ్వెంచర్ గా ఎస్ఎస్ఎంబీ29 రూపొందుతుంది. ప్రియాంక చోప్రా కీలక పాత్రలో నటిస్తున్న ఈ సినిమాలో పృథ్వీ రాజ్ సుకుమారన్ కూడా నటిస్తున్నారు. ఆస్కార్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ ఎం.ఎం కీరవాణి సంగీతం అందిస్తున్న ఎస్ఎస్ఎంబీ29ను దుర్గా ఆర్ట్స్ బ్యానర్ లో కె.ఎల్ నారాయణ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమాను అనౌన్స్ చేస్తూ రాజమౌళి ప్రెస్ మీట్ నిర్వహిస్తారని ఫిల్మ్ నగర్ లో వార్తలు వినిపిస్తున్నాయి.

## బుట్టబొమ్మ ఆన్ సెట్స్ కి సోలోగా..సింగిల్ గానా?


చివరికి ఎలాగూ ఉన్న పరిచయాలతో మళ్లీ టాలీవుడ్ ఛాన్సులు ఒడిసిపట్టు కుంటు న్నట్లు కనిపించింది. టాలీవుడ్ నుంచి బాలీవుడ్ కి వెళ్లిన తర్వాత పూజాహెగ్డే ఎలాంటి పరిస్థితుల్లోకి వెళ్లిందో తెలిసిందే. తెలుగు అవకాశాలు కాదని మరి హిందీకి వెళ్లడంతో అక్కడ సీన్ ఒక్కసారిగా రివర్స్ అయింది. అవకాశాలు ఇచ్చినట్లే ఇచ్చి చేతిలో ఛాన్సులు లాక్కున్నట్లు కనిపించింది. వచ్చిన అవకాశాల్లో నటించిన అవి బాక్సాఫీస్ వద్ద నిరుత్సాన్నే మిగిల్చాయి. దీంతో చేతిలో కొత్త అవకాశాలు లేక..తెలుగు ఛాన్సులు రాక ఇబ్బంది పడింది. చివరికి ఎలాగూ ఉన్న పరిచయాలతో మళ్లీ టాలీవుడ్ ఛాన్సులు ఒడిసిపట్టు కుంటు న్నట్లు కనిపించింది. కానీ దురదృష్టం వెంటాడుతుంటే చేసేదేముంటుంది? కమిట్ అయిన ప్రాజెక్ట్ అర్ధంతరంగా ఆగిపోవ డంతో మళ్లీ డైలమాలో పడాల్సిన పరిస్థితి కనిపించింది. సరిగ్గా ఇదే సమయంలో హిందీలో అయితే ఈ అవకాశం కూడా ఎంతవరకూ నిజమో అన్న సందేహం సైతం తనలో తనకి కలిగింది. ఉంటుందా? ఊడుతుందా? అన్నది సెట్స్ కి వెళ్లేవరకూ నమ్మకం పెట్టుకున్నట్లు కనిపించన పరిస్థితి. తాజాగా తన సంతోషాన్నంతటిని సోషల్ మీడియా లో షేర్ చేసుకోవడంతో ఛాన్స్ నిజమే అని ఖరారైంది. సినిమా షూట్ లో పాల్గొన్నట్లు అమ్మడు రివీల్ చేసింది. రెండు రోజులుగా సెట్స్ కి వెళ్తున్నట్లు తెలిపింది. దీంతో ఈ సినిమాలో తానే హీరోయిన్ అని మరోసారి కన్ఫమ్ చేసుకుంది. వచ్చిన అవకా శాలు చేజారిపోతే



ఎలా ఉంటుందో? అమ్మడికి ఇప్పుడు బాగానే అర్ధమైంది. షూటింగ్ లో జాయిన్ అయ్యాను? అన్న విషయాన్ని పూజాహెగ్డే కెరీర్ లో ఇంత వరకూ ఏ సినిమా విషయంలో చెప్పలేదు.

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

## పవన్ హీరోయిన్‌ని ఇలా ఎప్పుడూ చూడలేదు!




'కహోనా ప్యార్ హై'తో దేశవ్యాప్తంగా భారీ ఫాలోయింగ్ సంపాదించుకున్న అమీషా పటేల్ ఆ తర్వాత 'బద్రి' సినిమాతో టాలీవుడ్ కి పరిచయమైంది 'కహోనా ప్యార్ హై'తో దేశవ్యాప్తంగా భారీ ఫాలోయింగ్ సంపాదించుకున్న అమీషా పటేల్ ఆ తర్వాత 'బద్రి' సినిమాతో టాలీవుడ్ కి పరిచయమైంది. హృతిక్ సరసన బాలీవుడ్ లో, పవన్ కల్యాణ్ సరసన టాలీవుడ్ లో పరిచయమైంది. అటుపై తెలుగులో పలువురు అగ్ర హీరోల సరసన నటించింది ఈ బ్యూటీ. పవన్ కల్యాణ్, మహేష్, బాలకృష్ణ లాంటి టాప్ స్టార్ల సరసన నటించింది. కానీ దురదృష్టవశాత్తూ ఇక్కడ ఆశించిన స్థాయికి ఎదగలేదు. అటుపై బాలీవుడ్ లో వరుస చిత్రాలతో బిజీ అయింది. అక్కడ అగ్ర హీరోల సరసన అమీషా నటించింది. కెరీర్ ఆద్యంతం తనదైన అందం, హొయలుతో ఉర్రూతలూగించిన అమీషా పటేల్ కి ఇటీవల ఏజ్ సమస్యలు ఎక్కువయ్యాయి. వయసు పెరుగుతుంటే పోటీ ప్రపంచంలో అమీషాకు అవకాశాలు తగ్గిపోయాయి. దీంతో ఈ బ్యూటీ సోషల్ మీడియాల్లో గేమ్ ఛేంజర్ గా మారేందుకు తనవంతు ప్రయత్నాలను విడిచిపెట్టడం లేదు. పదే పదే బోల్డ్ ఫోటోషూట్లతో విరుచుకుపడుతోంది. తాజాగా అమీషా షేర్ చేసిన ఫోటోషూట్ దీనికి సింబాలిక్ అంటూ నెటిజనులు కామెంట్లు చేస్తున్నారు. బుట్టబొమ్మ ఆన్ సెట్స్ కి సోలోగా..సింగిల్ గానా? ఇటీవలే గదర్ 2తో భారీ బ్లాక్ బస్టర్ అందుకున్న అమీషా నిరంతరం తన సోషల్ హ్యాండిల్‌లో బోల్డ్ ఫోటోలు, వీడియోలను షేర్ చేస్తోంది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com